# విరామ చిహ్నం

~ స్వాతి కుమారి బండ్లమూడి



**మ్యూజింగ్:** విరామ చిహ్నం

**రచన:** స్వాతి కుమారి బండ్లమూడి

**ప్రచురణ:** కినిగె పత్రిక patrika.kinige.com

**కాలం:** జనవరి 2014

**శాశ్వత లింకు:** http://patrika.kinige.com/?p=1002

©Author.

**What can you do with this document?**

Read it!
Store this PDF on your device.
Share the link with your friends
Share this PDF with your friends via personal communication (e.g. email)
Take printouts for personal use

**What is not allowed by Owner of this document?**

Editing the document. No page to be removed or added.
Distributing to public (instead kindly share the link to Kinige given above)

# విరామ చిహ్నం

స్టేషన్లో రైలాగడం గది కిటికీ లోంచి కనపడ్డది.

“ఆ రైలేగా, కర్టెన్లు వేసెయ్యకూడదూ?” కళ్ల వెనక సగం తెరుచుకున్న లోకాల్లోంచి ఆమె.

“అంతదూరానికి కనపడతామనే?” సగం లోకాల తలుపుల్ని పెదాల్తో మూస్తూ అతను.

“అంతదూరమూ మనకి కనపడకూడదని”

మూడూ, నాలుగూ, ఐదో పాట కూడా ఐపోవచ్చింది కేసెట్లో..

వొళ్ళెరక్కుండా అంటాడు “నీతో ఎప్పటికీ...”

“మాట్లాడకలా, చిరాకు” మత్తుగా విసుక్కుంది.

“నిజం చిట్టితల్లీ! ఇదివరకెప్పుడూ ఇంతలా...” ఆ క్షణంలో నిజమని నమ్ముతూనే చెబుతాడు.

“చెప్పానా! వద్దని” మాటల్ని వేళ్ళతో పొడవుగా, నిలువుగా నిలిపేసింది.

★

పాటలు ఆగిపోయాయి.

కర్టెన్లు తీసిన కిటికీలోంచి చూస్తూ. “నయం, ఇంకా అరగంట టైముంది. టికెట్టెక్కడ పెట్టానో” టేబుల్ పైనా, మంచం కిందా తనని తాను తిట్టుకుంటూ వెతుక్కుంటున్నాడు.

సంచీలోకి అన్నీ సర్దేసి “ఇది తీసికెళ్ళవూ? పాటలూ, మనమూ, ఎప్పుడైనా వింటావుగా!” అందించబోయింది.

“ఫర్వాలేదు, ఇక్కడే ఉండనివ్వు. నా దగ్గర చాలా కలెక్షన్లు ఉన్నాయి. హమ్మయ్య! దొరికింది టికెట్టు.” సంచీ తీసుకుని టైం చూసుకుంటూ తలుపు తెరిచాడు.

★

రెండో వైపు పాడుతుంది కేసెట్టు ఇందాకటి కన్నా చాలా పెద్ద వాల్యూమ్ లో..

నాలుగు, ఐదు, ఆరో పాట...

వెళ్ళిపోతున్న రైలుని కిటికీలోంచి చూస్తుందామె.

పాటలైపోయాయి.

కిటికీ రెక్కలు పెద్ద చప్పుడుతో మూసుకోవడం అంతదూరానికి ఎలానూ కనపడదు.

---

For Latest Telugu Books - Visit now:
Kinige.com